# శిక్షరక్షణ

## కాళ్లకూరి శేషగిరిరావు

పోలీసు ఆఫీసర్ల కంట్లో దుమ్ము కొట్టి, గోవిందును పట్టించి, పదివేలరూపాయల ఖరీదుచేసే నగల్తో నేను జీప్‌లో పారిపోవడం చదువరులకు విదితమే. ఏ అడ్డూ లేకుండా నేను ఆరాత్రే కంభం చేరాను. కంభం ఊరిబయటే జీపునివదిలిపెట్టి స్టేషనువద్ద కారుతో వేచివున్న నామిత్రుడు మధుని కలుసుకున్నాను. తర్వాత మధు నవుకరుద్వారా జీపుని దొనకొండవైపుకు పంపించివేసి మధుఇంటికివెళ్ళి విశ్రాంతి తీసుకొన్నాను.

ఏగొడవా లేకుండా రెండురోజులు గడిచిపోయినై. ప్రతీపేపర్లోను నా సాహస కృత్యం కొనియాడబడింది. అంతేకాకుండా నేను దొనకొండప్రాంతాల్లో వుంటున్నట్లు ఆ ప్రాంతమంతా పోలీసు మఫ్టీ బాగా పెట్టబడినట్లు కూడా తెలిసి, నవ్వుకున్నాను.

మూడవనాడు ప్రొద్దున్న నిద్రలేచి, ముఖం కడుక్కొని కాఫీ త్రాగబోతూ వుంటే మధువచ్చి ఎదురుగుండా కూర్చుని 'ఏం రామూ, తాజావార్త ఒకటి తెలిసిందీ?' అని అడిగాడు.

'ఏమిట్రా అది?' అన్నాను.

'చలమయ్య అనేపేరు ఎక్కడన్నా విన్నావురా?' అన్నాడు.

'చలమయ్యా? ఎవర్రా అది...గోరపూడిలో ఐదేళ్ళక్రితం దొంగతనానికి ఎరెస్టుచేయబడ్డ చలమయ్య ఏమిట్రా?' అన్నాను.

'హారినీ, ఎంత జ్ఞాపకంరా! వాడే.'

'ఏమిటి సంగతి?'

'వాడు మొన్న ప్రొద్దున్నే విడుదలయినాడు. మళ్ళీ నిన్నపొద్దున్న ఎరెస్టు చేయబడ్డాడు.' కాఫీకప్పు దభాలున బల్లమీద పడేసి, నిరారుగా కుర్చీలో కూర్చుని 'ఏమిటీ నీవనేది? మళ్లీ ఎరెస్టయ్యాడా? ఏనేరంమీద?' అని ఖంగారుగా అడిగాను.

'ఎందుకురా ఖంగారు. తాపీగా వుండు. వాడిపెళ్ళాన్ని హత్యచేసిన నేరంమీద ఎరెస్టుచేసారు. కేసు చాలా పటిష్టంగా వుంది.'

'అంతా విపులంగా చెప్పు.'

'మొన్న పొద్దున్న చలమయ్యని నంద్యాల జైలునించి విడుదల చేసారట. మొన్న సాయంత్రానికి గోరపూడి వచ్చాట్ట. దారిలోనె ఈ ఐదేళ్ళనుండీ తనభార్య సీత శీలం చెడిపోయినట్లు తెలుసుకున్నాట్ట. మొన్న సాయంత్రం ఇల్లుచేరేసరికి తలుపు తాళంవేసి ఉందట. పక్కనున్నవాళ్లని అడిగితే రంగయ్యఇంటికి వెళ్ళిందని చెప్పార్ట. వెంటనే వాడు పొగలు కక్కుకుంటూ రంగయ్య ఇంటికి వెళ్ళి పెళ్లాన్ని, రంగయ్య నీ దావబాది పెళ్ళాన్ని లాక్కొచ్చాట్ట. తెల్లారి ఆరుగంటలకి పక్కింటావిడ దేనికోసమో సీతని కేకేస్తే పలకలేదట. తలుపు దగ్గరగా వేసివుందట. లోపలికి వెళ్లేసరికి గదికి మధ్యగా సీతశవంపడివుందట. నెత్తురు మడుగులో గుండెల్లో ఇటునుంచి అటుదాకా 'S' ఆకారంగల గాయం కనిపించిందట. ఊరిబయట తాటితోపులో తప్పతాగిపడివున్నాట్ట చలమయ్య. వాడి చేతులనిండా, కాళ్ళనిండా రక్తపు మరక లున్నాయట. పరీక్షలో ఆ రక్తం సీతదే అని తేలిందట. ఇంతకన్నా సాక్ష్యం ఏం కావాలి? వెంటనే చలమయ్యని ఎరెస్టు చేశారు.'

"హత్యాయుధం దొరికిందా?"

"అదే దొరకలేదు. ఆ త్రాగుబోతు గాడికి గూడా ఆ ఆయుధం తన వద్ద ఉండడం ప్రమాదమని తోచి ఎక్కడో పారవేసి ఉండా లనుకుంటున్నారు. దానికోసం ఊరూవాడా వెదుకుతున్నారట. గూడాను ఎలా వుంది వార్త?" అన్నాడు మధు నవ్వుతూ.

నేను మాత్రం చాలా సీరియస్‌గా ఆలోచిస్తూ కూర్చున్నాను. నా ఆలోచన చూసి తనూ సీరియస్‌గా మొహం పెట్టేసాడు మధు. కాసేపుండి "నా ఉదంతమేమైనా పోలీసులికి చిక్కిందా?" అని అడిగాను.

"అబ్బే, ఒక్కరవ్వకూడా. నువ్వు దొనకొండ ఎలాగో దాటేసి గుంటూరు చేరి ఉంటావను కుంటున్నారు."

"గోరపూడి ఇక్కడికి ఎన్ని మైళ్లు?"

"అడ్డదారైతే నాలుగు మైళ్ళు, రోడ్డు మీదైతే ఆరు, ఏం?"

"ఏమీ లేదులే కాని ఓ సహాయంచేసి పెట్టు. ఎలాగైనా సరే సాయంత్రం ఐదు గంటలలోగా నాకు సరిపోయే కాషాయ గుడ్డలు, గడ్డం, మీసం, విగ్గు, కమండలం, దండం సంపాదించాలి. నీవలవుతుందా?"

"ఏమిటిరా సంగతీ? మళ్ళీ అనవసరంగా కదలకు. ముప్పురాగలదు."

"అదంతా నాకు వదిలేసి ఇవన్నీ సంపాదించాలి. ఓ రాత్రి సహ్వాసం ప్రుచ్చుకోవాలని ఉంది" అన్నాను నవ్వుతూ.

* * *

దాదాపు సాయంత్రం ఏడున్నర కావస్తూంది. పుంత దారి దాటి గోరపూడి పొలిమేర వద్ద రోడ్డెక్కాను. నా బట్టలు, వేషం, నడక, కూనిరాగంగా పాడుతున్న "భజగోవిందం" ఇవన్నీ నేనొక మహా సాధువుగా చెప్పకచెప్తున్నాయి. ఊరికింకా రెండు ఫర్లాంగుల దూరంలో ఉన్నా నవగా నన్ను దూసుకుంటూ నుదురుమీద మచ్చ ఉన్న ఒక తెల్లటి పొట్టివ్యక్తి కంభం వైపుగా వెళ్ళటం చూసాను. అతను నన్ను రెండు సార్లు దీక్షగా చూసి, తల పంకించి వెళ్లటం గూడా కనుకొలుకులో కనిపెట్టాను. అతను కనుచూపు దాటగానే తృప్తిగా నిట్టూర్చాను.

నేను గోరపూడి చేరేసరికి దాదాపు 8 గంటలు అవవస్తోంది. పాలెగాళ్ల గుడిసెలవద్ద ఒకటి రెండు గంటలు గడిపాను. ఎక్కువ లోకజ్ఞానంలేని ఆ పాలెగాళ్లలో ఒక అరగంట లోగానే మంచి అభిప్రాయం సంపాదించాను. దాదాపు తొమ్మిది గంటలకి ఒక నల్లటి పొట్టివ్యక్తి నాదగ్గరగావచ్చాడు. వాడు వచ్చే లోగానే వాడి పేరు నూకడనీ, రంగయ్యవద్ద బంట్రోతనీ తెలుసుకున్నాను. వాడు నన్ను చూసీ చూడకుండానే వెళ్ళిపోతూంటే నా పక్కనున్న వాడితో 'మూడు నాయనా, మానవులిలాగే పాపపంకంలో పడి సతమతమౌతూంటారు. నిర్దోషిమీద ఆరోపింపబడిన నేరాల్ని తప్పించగలిగిగూడా ముష్టి ఐదు రూపాయలకో పదికో ఆశబడి నిర్దోషిని బాధలనుభవింపచేస్తారు. దోషిని సుఖపడనిస్తారు. వీళ్లైతే దోహదంకూడా ఇస్తూంటారు' అన్నాను. ఈ మాటలు వినగానే అతివేగంగా వెళ్తున్న నూకడి కాళ్ళు కొంచెంగా తడబడడం, ముఖంలో చిన్న అదురుపాటు గమనించి ఇంకోసారి తృప్తిగా నిట్టూర్చాను.

రాత్రి పది అయ్యేసరికి నేను కూర్చున్న మర్రిచెట్టుకింద నేనుమాత్రం మిగిలాను. పదకొండు గంటలు కొట్టేసరికి ప్రపంచమంతా నిశ్శబ్దమైపోయింది. ఇంకో అరగంట అలాగే కూర్చుని, నెమ్మదిగా రంగయ్య ఇంటివైపు నడక సాగించాను. దూరంనించే రంగయ్య పెంకుటింటిముందు నూకడు కాపలా కాస్తున్నట్లు గ్రహించాను. వాడికి కనిపించకుండా దొడ్డివైపుకి వెళ్ళి లోపలికి వెళ్ళడానికేమైనా దార్లున్నాయేమోనని పరిశీలిం

# ★ శిష్టరక్షణ ★

...కాని కదలించలేదు. నెమ్మదిగా ...తో అడుగువేసుకుంటూ ... మాడు ద్వారబంధం దగ్గర ...కారుకుని చుట్టు కొలుస్తున్నాడు. ...తో వాడి వదలదా కొలిచి, ఎందుకైనా మంచిదాయని లోపల దాచిపెట్టిన ముక్కుతాళ్లలో ఒకదానిని తీసి మూరెడు పొడవు నిండా గట్టిగా ఒత్తిపెట్టాను. కొంచెం గింజుకొని నెమ్మదిగా నా చేతుల్లోకి ఒరిగిపోయాడు వాడు. వెంటనే వాణ్ణి అరుగుమీద పరుండబెట్టి లోపలికి వాడ్డుబెదటడం మొదలు పెట్టాను. ద్వారబంధం చాలా గట్టిగా ఉండి నేనెంత ప్రయత్నించినా రాలేదు. దాదాపు అరగంటసేపు తిప్పలుపడి, ఇది పనికాదనుకొని, నెమ్మదిగా తలుపుకొట్టి 'బాబూ' అని పిలిచాను. రెండుసార్లు పిలిచేసరికి లోపల్నించి 'ఎవరా నూకా' అనే కేకం వినిపించింది. 'త్వరగా తలుపు తీయండి' అని పెద్దవంత నెమ్మదిస్వరంలో కేకేశాను. లోపలనుంచి ... కంఠం కొంగానే ఒక్క ... తలుపు తీసుకుని లోపల ప్రవేశించి తిరిగి గడియ పెట్టాను.

ఎదురుగుండా గోడమీద ... వెలుగుతూ ఉన్న ... చూసి, ... గంభీరంగా, ... 'ఎం... రంగా' అన్నాడు, ... 'మాట్లాడావంటే మాటదక్కదు' ... బెదిరిస్తూ. రంగయ్య ఒక నిముషం ... ఉండి నా పాదాలకు ... 'నేను ఒట్టి ... గాణ్ణి కోటయ్యా! నన్ను ఏమీ చెయ్యకు' ...

ఏకరువు మొదలుపెట్టాడు. ... కోసం చెప్పుకొని, వాణ్ణి ఒక్క దెబ్బతో అవతలికి తన్ని 'ఛీ, దొంగవెధవా, నన్ను కొట్టిన ఉసురుకే నిన్ను కుడుముతారి, సిగ్గులేని ముక్కా! జమీందారుగా చెప్పారన్న ... తలుపులు అడ్డి, నీలాంటి అయినవాళ్లను కూర్చోబెట్టి దలుకయ్య అడుగున్నాడని వడ్డవందల రూపాయలు నాకు అడిగాడు. దొంగతనం చేసి ఏ పాపం ఎరగని వాడిపైకి తోయమని చెయ్యమంటావా? అంత చక్రముంగా జరిగాక నాకు పడ్డవందలూ ఇవ్వవలసిందని తోవలో నన్ను దండించదానికి ప్రయత్నించావా? తీరా నేను తప్పించుకుని పారిపోతే నేనూ దలుకయ్య కలిసి దొంగతనం చేశామని వదంతి. లేనిపోని నామీద నాటంబు వచ్చేటట్లు చేశావు! ఈ పదేళ్ళుగా నేను పడ్డ కష్టాలూ, అవమానాలూ నువ్వు కనలేకున్నావా? ఇంకా సిగ్గు లేకుండా ఏమంటున్నావు? నిన్ను ముక్కముక్కలుగా నరికి కాకులకి గద్దలకీ వేసినా పాపం ఉందా?' అని తీక్షణ దృక్కులతో చూస్తూ తిట్టాను.

'నీ డబ్బు వడ్డీతోసహా ఇచ్చేస్తాను. నన్ను వదిలెయ్ బాబూ' అని దీనంగా ప్రార్థించడం మొదలుపెట్టాడు.

'ఏదీ? ఇంతదాకా వచ్చిన వాణ్ణి డబ్బు తీసుకోకుండా పోతాననుకున్నావా? ఇంతకీ నీతని ఎందుకు మార్చేశావ్?' అని అడిగాను.

... రంగయ్య తొట్రుపాటుని చూసి నాకు ... ఉద్రేకం రాసాగింది.

'నే...నా...నీ...తనా... మార్చా!' అని తడబడుతూ అడిగాడు రంగయ్య.

'నేను చూడకుండా, ఇంకా దొంగతనాలే చేస్తున్నావా? నీ సాక్షిగా నాదగ్గర దాచడానికి ప్రయత్నించకు. నీవిషయం నాకు తెలియనిది ఏముంది?' అన్నాను.

'లేదురా, నిజమే చెబుతున్నా. దలుకయ్య నేరా ... ఎందుకురా?' అన్నాడు రంగయ్య, తన తప్పుని కప్పిపుచ్చుకోడానికి ప్రయత్నిస్తూ.

'నోరుముయ్యవోయ్. నేనుచెప్పే నిజం వింటే నీకే తెలుస్తుంది. జరిగిందంతా ఊహించలేని దద్దమ్మననుకున్నావా? ఏంటి నీకంత అనుమానంగా ఉంటే చెప్తాను, విను. దలుకయ్య జైలులో ఉన్నాక నయానా, భయానా నీతని జమీందారుగారి వశం చేశావు. దాని తరువాత కొన్నాళ్ళకి లాంగ్ నయాం దూరంగా, దయలేకుండా అయినదానికి కొన్ని కానుకలు ఇచ్చుకుంటారు. లోకానికి మాత్రం, నీతని ప్రేమాభిలాషతో నీదగ్గర అట్టేపెట్టుకుని ఉంటుంది నీత. నీకు కాయలో కాలేసుకుని అదంతా చూస్తుంటే, నా ముక్కు ఉంటావు. దలుకయ్య నియమలతో గొడవవచ్చింది. ఆరోజునే దలుకయ్య వస్తాడని ఊహించలేకపోయినా, నాకు ఈ కొంపలు దగ్గరవున్నాయని గ్రహించి నీత ఆడబ్బు ఇచ్చేయమని నిన్ను అడిగింది. మర్యాదగా పల్లెకోలేదు. దలుకయ్య ఎంత ప్రధమకోపి అయినా వాడిది చిన్నలాంటి హృదయమని, నీత శీలవతియని, ఏటువంటి వారు బుద్ధిమాన్లు, ముందు ధారకాదుకాదని, తర్వాత ఏలుకుంటాడని మనకి తెలుసు. దీని మీద ఎలా పరిశీలించుకుని అడబ్బంతా ఎలా కొల్లగొట్టాలని ఆలోచిస్తున్నావు. ఇదేసమయంలో దలుకయ్య రావడం, చిన్న మాత్రం తోనే వరుసతమాషుంటే, నీత నిజంబతిన ఉండటంతో ఒక్కుమ్మడిని మిమ్మల్నిద్దరినీ నాశనాది నీతని ఇంటికి లాక్కెళ్ళడం జరిగింది. దీంతో నీవు చెయ్యాల్సినపని వెంటనే చేయవలసి వచ్చింది. తెల్లవారే మర్నాటికి దలుకయ్య చంపించి నీతనల్లని వియమంతా తెలుసుకున్నాడంటే నీకు ముప్పు. అందుకని వెంటనే బయలుదేరి, మనమిద్దరం కలిసి చేయించుకున్న జంటకత్తుల్లో నీదానితో నేనతో దొరుకుని దలుకయ్య ఇంటికి వెళ్ళావు. నీతశీలం మంచిదని మంచిమాటలు ఇక్కా దలుకయ్య ప్రాగకాలలోనో, నిద్రలోనో వల్లకుండా, గంజాయి కలిపావు. దలుకయ్య స్పృహతప్పగానే నీతని నుంచి ల్లోంచి పొడిచి చంపేశావు. ఆ నెత్తురు దలుకయ్యమీద చిలికి మూలదీసివోయిన ... కాటితోపులో దలుకయ్యని ...




జెఫ్రీ మేనర్స్ & కంపెని ప్రైవేట్, లిమిటెడ్

ఒక్క దెబ్బతో రెండుపిట్టల్ని కొట్టానని గర్వపడ్డావు. కాని నన్ను మర్చిపోయావు. 'S' లాంటి గాయాలు కల్పించే కత్తులు ఈ ప్రపంచంలో రెండేవున్నాయని, దాంట్లో ఒకటి నీది, రెండోది నా వద్దనూ ఉన్న సంగతి మర్చిపోయావు. 'S' మార్కు గాయమూ, హత్యాయుధం దొరక్కపోవడమూ నిన్ను నాకు పట్టించి ఇచ్చాయి. ఇప్పుడేమంటావ్' అన్నాను.

ఈ నా ఊహాల్ని మాటల్లోకి పెట్టడంలో నేను కొంచెం పరధ్యానంగా ఉండడంవల్ల రంగయ్య మెరుపులాగా తన పరుపుక్రింద నించి కత్తినితీసి నాపైకి ఉరికాడు. ఒక్క రెప్పపాటులో నేను దెబ్బని తప్పించుకుని రంగయ్య నెత్తిమీద దండంతో ఒక్కటి వేసాను. నేలమీదపడినవాణ్ని వాడి పక్క గుడ్డల్తో కాళ్ళూచేతులూ కట్టేసి, ఒక గజం దూరంలో పడినకత్తిని చాలా జాగ్రత్తగా ఏమాత్రం వేలిముద్రలుపడకుండా తీసి పరీక్షించాను. ఆవంకరకత్తిఅంచులమీద ఇంకా ఉన్న ఎండిపోయిన రక్తపుమరకల్ని చూడగానే చాలా సంతోషం వేసింది. ఆ కత్తిని జాగ్రత్తగా నా జోలెలో వేసుకొని, అప్పుడే కదలడం మొదలుపెట్టిన రంగయ్య కేసి చూసాను. వాడు తన కట్టబడిన రెండు చేతుల్నీ జోడించి 'కోటయ్యా, నీ కెంతకావాలిస్తే అంతా ఇస్తాను. నన్ను వదిలెయ్. నేనే ఈ హత్యచేసిన విషయం నిజమే. నీదగ్గిర దాచలేను. ఈ విషయం నీవు దాచావంటే ఎంత కావాలిస్తే అంతా ఇస్తాను' అన్నాడు నీరసంగా.

'అలా దారికివచ్చావు బావుంది. అందితే జుట్టు అందకపోతే కాళ్లూను. సరే డబ్బెక్కడుందో చెప్పు నాకు కావల్సింది తీసుకుపోతాను' అన్నాను. తనకట్లు విప్పితే తానే ఇస్తానన్నాడు, కాని నేను ససేమిరా ఒప్పుకోక బెదిరించేసరికి అసలే అదిరిన గుండె చెదిరిపోయి డబ్బూ, నగలూ దాచిన నేల మందసాన్ని చూపించాడు. దాంట్లోంచి నా కమండలం, జోలే పట్టినంతడబ్బు తీసుకుని, ఎందుకైనా మంచిదని వాడినోట్లో నాలుగు గుడ్డలుకుక్కి ఇవతలికి వచ్చాను. ఒకసారి వీధంతా కలియచూసి, ఎవరూలేని విషయాన్ని నిర్ధారణ చేసికొని, తేలికగా నేనుమాత్రం గుర్తుచేసుకోగలిగచోట, ఇంటిచూరులో రంగడి కత్తిని దాచి, కంభానికి రోడ్డుచ్చుకున్నాను.

దాదాపు రెండుగంటలకి నిర్మానుష్యమైన ఫుంతదారిలో మినుకుమినుకుమంటున్న నక్షత్రాల కాంతిక్రింద నడుస్తూ ఉంటే నా సాహసకృత్యం ఇంత చక్కగా ఫలించినందుకు నాలో నేనే చాలా గర్వపడ్డాను. నా కోటయ్య పాత్ర పాఠకులని చకితుల్ని చేసిఉంటుంది కాని దీంట్లో గొప్పేమీ లేదు. వారంరోజులక్రితం గుంతకల్ నుంచి ద్రోణాచలం వస్తూంటే నేనెక్కిన సెకండు క్లాసులో నాప్రక్కన కూర్చున్న సూటువ్యక్తి నాజేబులో చేయిపెట్టి నాచేతుల్లో పట్టుబడడం, తననిమించిన దొంగ ఐన నాతో తనపేరు కోటయ్య అనీ, నెమ్మదిగా తన విషాదగాథ చెప్పుకోవడం జరిగాయి. తను బళ్లారిలో జైల్లోపడ్డట్లూ,


మెరయుచు పొంగే
ఈనో
కడుపులోని
అస్వస్థతలను
ఎనిమిది
సెకెండ్లలో
పోగొట్టును!



అజీర్ణము, గుండెమంట లేక కడుపు ఉబ్బరం, ఏదయినా దీనితో ఉపశమనము కలుగును!

ఒక గ్లాసెడు మెరయుచు పొంగే ఈనో ఫ్రూట్ సాల్ట్ మీరు పుచ్చుకుంటే ఎనిమిది సెకెండ్లలో మీ కడుపులోని అస్వస్థత నయమగును. మీరు పరకడుపున కొంచెము ఎక్కువ మోతాదు త్రాగుతే, ఈనో సౌమ్యముగ, నిశ్చయమైన గుణము కలిగించే విరేచనముల మందుగా పనిచేయును. ఎల్లప్పుడూ ఈనో ఒక సీసా మీ యింట్లో ఉంచుకోండి.

ఈనో 'ఫ్రూట్ సాల్ట్'

ఆమ్లనిరోధకమైన మెరయుచు పొంగే పానీయము

'ఈనో' మరియు 'ఫ్రూట్ సాల్ట్' అను మాటలు రిజిస్టరు చేయబడిన ట్రేడు మార్కులు

ఈనో
ఈ శీతోష్ణస్థితికి
నిజంగా
దివ్యమైనది




(2 సైజుల సీసాలలో అమ్మబడుచున్నది)

# ★ శిష్టరక్షణ ★

ఒక ఏడాది తర్వాత ఆ జైలునుంచి తప్పించుకొని పరారి అయి చాలాగే అజ్ఞాతవాసం చేస్తున్నట్లూ చెప్పాడు. పెంటేకల్లు స్టేషన్లో గొర్రెపూడి వాస్తవ్యుడూ, రంగయ్య మిత్రుడూ అయిన నుదుటి మచ్చ వున్న తెల్లటి పొట్టి వ్యక్తి కోటయ్యను గుర్తుపట్టడం జరిగింది. దీనివలన ప్రమాదం వస్తుందేమోనని బాధపడిన కోటయ్యకి, నేను వేషాలు మార్చుకోవడం మంచిదని చెప్పాను. నా బుష్‌కోటూ పాంటూ అతనికిచ్చి అతనిసూటు నేను తీసుకున్నాను. ఆ సమయంలో అతని మొలనుంచి తమాషాగా ఉన్న వంకరకత్తి కనిపించడం, అలాంటివి తనూ రంగయ్యా స్పెషల్‌గా చేయించుకొని వాటిమీద పేర్లు వేయించుకొన్నట్లు, ఖైదులో పడ్డప్పుడుగూడా తాను దానిని ఏవిధంగా దాచగల్గినదీ గొప్పగా వర్ణించి చెప్పాడు కోటయ్య. అతను ఇలాగ నాతో మనసిచ్చి మాట్లాడేగాని నామనసులోని విషాన్ని తెలుసుకోలేకపోయాడు. నేను హుబ్లీలో ఒక ఘరానా దొంగతనం చేసివస్తున్నట్లు రైలంతా నాకోసం కాపలా ఉన్నట్లు అతనికి నేను చెప్పలేదు. ద్రోణాచలంలో రైలాగగానే పోలీసులు ఒక్కపెట్టున రైల్లో పడడమూ, 'దొంగరాముడు' అని అరుస్తూ నాదుస్తుల్లో ఉన్న కోటయ్యని పోలీసులమీదకి త్రోసి నేను తప్పించుకోడమూ లిప్తలో జరిగాయి. పోలీసులు తమతప్పు తెలుసుకునేలోగా నేను సూటు విప్పిపారేసి, పైజమా గొక్కాతో, నున్నటి ముఖంతో (అంతకుముందు వంకర మీసాలున్నాయి లెండి) ఖాంగారుగా కొట్టేసిన ముస్లిం టోపీతో నంద్యాల బస్సులో ఉన్నాను.

కోటయ్యకూడా న్యాయాన్ని తప్పించుకొని తిరుగుతున్నాడు. కాబట్టి పోలీసులు వాణ్ణి ఎలాగో ఎరస్టుచేసివుంటారు. ఇది అతిత్వరగా జరిగింది కాబట్టి నుదురుమీద మచ్చవున్న తెల్లటి పొట్టివ్యక్తికి ఈ విషయము తెలిసివుండదు కాబట్టి, కోటయ్య వస్తున్నాడు జాగ్రత అని రంగయ్యకు వార్నింగు ఇచ్చేవుంటాడు. కోటయ్య చెప్పినదాన్నిబట్టి చలమయ్య యోగ్యుడూ, త్రాగుడూ జూదం తెలియనివాడు, అని తెలుసుకున్నాను. వీటినిబట్టి హత్య చలమయ్య చేయలేదనీ, కత్తిగాయాన్నిబట్టీ, నెత్తురు మరకల కాడినుంచీ జాగ్రత్తపడ్డ కేసులో హత్యాయుధం దొరక్కపోవడంబట్టీ (దానిమీద రంగయ్య పేరుంటుందిగా మరి) ఈహత్య రంగయ్యే చేసి ఉంటాడనీ ఊహించాను. నుదురుమీద మచ్చవున్న తెల్లటిపొట్టి వ్యక్తి కోటయ్య విషయం రంగయ్యకు వార్నింగిస్తే, ఐదేళ్ళనుండీ చూడకపోవడంవల్ల, మారువేషంలో ఎవరైనా సరే వచ్చి కోటయ్య గొంతుకతో కోటయ్య మాత్రమే మాట్లాడగలిగిన విషయాలు చెప్పగలిగితే అతనే కోటయ్య అని రంగయ్య అనుకోక తప్పదని అనుకున్నాను. వార్నింగు రంగయ్యకు చేరినట్లు గొర్రెపూడి పొలిమేరలోనే తెలిసింది. నేననుకున్నట్లే కనుక హత్య జరిగివుంటే (కారణం ఊహించడం కష్టం కాదనుకోండి) స్పృహ తప్పిన చలమయ్యను తాటితోపులోకి ఎవరైనా చేర్చివుండాలి. ఇది రంగయ్య ఒక్కడివల్లా అయ్యేదికాదుకాబట్టి ఎవర్నో సాయం అడిగివుండాలి. రంగయ్యకి నూకడనే పాలేగాడున్నట్లు, వాడిద్వారానే తనను చంపించడానికి ప్రయత్నించినట్లు కోటయ్య చెప్పడంవల్ల దాంట్లో నూకడికిగూడా చెయ్యి ఉండచ్చు అనుకున్నాను. ఎవరైనా ఒక తప్పుపనిచేసి దాన్ని ఇంకొకరి నోటివెంబడి వినినప్పుడు వారికి తెలియకుండానే మనసులో ఒక తుఫాను రేగుతుంది. ఇది అతిస్వల్పచలనాలద్వారా బయటకు కనిపిస్తుంది. కొంచెం సూక్ష్మదృష్టితో చూస్తే ఇవి కనబడిపోతాయి. దీన్నిబట్టి పాలేగాళ్ల గుడిసెలదగ్గర నా ఉపన్యాసమూ, నూకడినడకలో మార్పు నేను కనిపెట్టడం జరిగాయి. అందుకే నా రెండో నిట్టూర్పు. రంగయ్య ముంగు కోటయ్యలాగానే నటిస్తూ నేను ఊహించిన హత్యావిధానం అంతా చెప్పేయడంతో రంగయ్య ఆట కట్టిందనుకోవచ్చు. ఈవిధంగా నా వినికిడినీ, ఊహాజ్ఞానాన్నీ వినియోగించి కార్యరంగంలోకి దిగడమూ, నాటికి నూరుపాళ్లూ కృతార్థుడినవడం నాకు చాలాసంతోషమూ, గర్వమూ కలిగించాయి.

నేను మధుఇల్లు చేరేసరికి 8 గంటలు కావస్తోంది. ఇల్లుచేరగానే దుస్తులు అవీ విప్పేసి, ఒక తెల్లకాగితం తీసుకుని డిప్టై. ఎస్. పి. కి ఉత్తరం వ్రాసాను. దాన్ని తెల్లవారగానే రైల్లో నరసరావుపేటవెళ్లి పోస్టుచేయవలసిందిగా మధుకి చెప్పి, నిద్రకు ఉపక్రమించాను. డిప్టై. ఎస్. పి. కి నేను వ్రాసిన ఉత్తరం ఇది.

డిప్టై. ఎస్. పి. గారి దివ్యసముఖమునకు,

అయ్యా,

ఫలానా తేదీన గొర్రెపూడిలో జరిగిన సీత హత్య సందర్భంలో చలమయ్యను హంతకుడుగా ఎరస్టుచేసారు. అతను తప్పత్రాగి భార్యను హత్యచేసి పారిపోతూ మైకంవల్ల తాటితోపులో పడిఉన్నాడని ఆరోపించారు. అతను హత్యచేయడానికి కారణం విషయం అలావుంచి, అతనిమీద రక్తపు మరకలుండడమే సాక్ష్యంగా భావించారు. కాని సీతగాయం ఆకృతినిబట్టి ఆహత్య ఒక ప్రత్యేకమైన కత్తితో జరుపబడిందనీ, ఆ కత్తి దొరక్కపోడానికి కారణం చలమయ్య విసిరివేయడం కాకపోవచ్చనీ ఊహించలేదు. చలమయ్య నిర్దోషి. అసలు హంతకుడు రంగయ్య. అతన్ని ఎరస్టు చెయ్యండి.

అతను హత్యచేయడానికి కారణాలూ, హత్యచేసిన విధానమూ, అతను హత్యచేసినట్లు నిదర్శనాలు నేనివ్వగలను. కాని ముద్ద గలిపి మీ నోట్లోపెడితే మింగడం ఏంకష్టం? ఇవన్నీ మీరే నిరూపించడానికి ప్రయత్నించండి. ముఖ్య విషయాలు నేను చెప్తాను. గొర్రెపూడి జమీందారుగారివలన ఆయన సీతకు కానుకలుగా ఆభరణాలు ఇచ్చినట్లూ వాటిని ఆమె రంగయ్యవద్ద దాచుకున్నట్లూ కూపీతీసి, హత్యకు కారణాలు నిర్ణయించండి. రంగయ్య నౌకరు నూకడిద్వారా నయాన్నో, భయాన్నో అతను ఆ రాత్రి స్పృహతప్పిన చలమయ్యను రంగయ్య సహాయంతో తాటితోపులో పడవేసినట్లు తెలుసుకోండి. చివరి ముఖ్యసాక్ష్యంగా రంగయ్య పెంకుటింటి ఈశాన్య మూల చూరులో వెదురు వెనుక దాచబడిన హత్యాయుధాన్ని సంపాదించండి. దాని మీద రంగయ్య పేరు, వేలు ముద్రలు, ఎండిన రక్తపుమరకలు (అవి సీతవేనని నిరూపించవచ్చు) ఉన్నాయి.

రంగయ్య నేలమందసంలో ఉన్న డబ్బులో సగం నేను పడినకష్టాలకు కానుకగా తీసుకున్నాను. తక్కినది చలమయ్యకు అందజేయండి (అదంతా సీతదే). ఇంతే సంగతులు. మరొక్క విషయం, రంగయ్య ఎంతకీ నేరం ఒప్పుకోకపోతే కోటయ్య మీకు అన్ని విషయాలు చెప్పివేసినట్లూ కోటయ్య మీ రిమాండులో ఉన్నాడని చెప్తే చాలు, రంగయ్య మీ చేతిలో వెన్న ఐపోతాడు. ఇంక ఉంటాను.

ఇట్లు,
విధేయుడు
దొంగరాముడు. ★


## దాంపత్య రహస్యములు

అను కొక్కోకము పటములతో **284** పుటలు గలది. రూ. **2·00** కామకళారంగము అను కొక్కోకము పటములతో రూ. **1·25** కామకళా లేక కొక్కోకము పటములతో రూ. **1·00** పోస్టేజీ వేరు. D. S. మిత్రా & కో, **26** బీటు (BEAT) సౌకారుపేట, మద్రాసు – **1**.